జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 24 | నవంబర్ | 2025 | పేజీలు : 5



# నేడు గిరిజన దర్బార్



**భద్రాచలం, నవంబర్ 23,ప్రజాజ్యోతి :** భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహించనున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాల్ తెలిపారు. ఈ దర్బార్ కు అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశించారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని, వాటిని అధికారులు సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.





# డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం ఒక చారిత్రాత్మక ఘట్టం

- ♦ దేశం గర్వించదగ్గ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించబోతున్నాం
- ♦ డిసెంబర్ 2న ప్రారంభోత్సవం అనంతరం బహిరంగ సభ

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 23, ప్రజాజ్యోతి :** ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొలి విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందుతున్న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం జిల్లాకు చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు,.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకుని యూనివర్సిటీ ఆవరణలో చేపడుతున్న ఏర్పాట్లను ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసనసభ్యులు జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, వైరా ,ఇల్లందు ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వేదిక, స్టేజ్, శిలాఫలకం, అతిథుల వసతి, మీడియా సెంటర్, పార్కింగ్, రాకపోకలు వంటి అంశాల పరిశీలన అనంతరం ప్రతిపాదిత ఏర్పాట్లను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భద్రతా వ్యవస్థలో ఎటువంటి లోపం లేకుండా అన్ని శాఖలు పోలీసు విభాగంతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో అన్ని విభాగాలు చేపట్టాల్సిన బాధ్యతలను శాఖలవారీగా మంత్రి స్పష్టంగా వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ఇప్పటివరకు లేని ప్రత్యేక సబ్జెక్టులతో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ను తెలంగాణ ప్రభుత్వం స్థాపిస్తుందన్నారు, గతంలో సింగరేణి సంస్థ నిర్వహించిన స్కూల్ ఆఫ్ మైన్స్ ను గుర్తుచేస్తూ, 1996లో జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల అవసరాన్ని గుర్తించి

మిగతా 2 లో...

# ఏడుగురు మావోయిస్టులు అరెస్ట్

- పేలుడు పదార్థాలు డిటోనేటర్లు , టిఫిన్ బాంబు, ఎలక్ట్రిక్ వైర్లు స్వాధీనం



**చర్ల, నవంబర్ 23 (ప్రజాజ్యోతి):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలో ఆదివారం ఏడుగురు మావోయిస్టులు నైమేడ్ భోపాల్ పట్నం పోలీస్ స్టేషన్ లలో వేర్వేరు ఆపరేషన్లలో పేలుడు పదార్థాలతో అరెస్టు అయ్యారు. నైమేడ్ పోలీస్ స్టేషన్ కోబ్రా 210 సంయుక్తముగా మావోయిస్టు కార్యకలాపాలకు వ్యతిరేకంగా నిర్వహించిన ఆపరేషన్ లో 21/11/2025న, కండక-జాపెలి అడవిలో శోధన సమయంలో, ఐదుగురు మావోయిస్టులు పేలుడు పదార్థాలతో పట్టుబడ్డారు వారి వివరాలు కమలు ఓయం (మోస్లా ఆర్ పీ సి భూమ్కల్ మిలీషియా సభ్యుడు), లక్ష్మణ్ ఉర్సా (మోస్లా ఆర్ పీ సి జి ఆర్ డి డిప్యూటీ కమాండర్) ,లేకమ్ ఆయతు (మోసాల ఆర్ పీ సి

మిగతా 2 లో...

# సంక్షేమ పథకాల అమలు లో దేశానికి ఆదర్శం

- ఆడబిడ్డల సంక్షేమం ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యం
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది



**బూర్గంపహాడ్ నవంబర్ 23 (ప్రజా జ్యోతి):** సంక్షేమ పథకాలు అమలులో దేశానికి ఆదర్శంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని పినపాక నియోజకవర్గం అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జమలారెడ్డి అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల సంక్షేమం ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందని ఇప్పటికే ఆడబిడ్డలకు వరంగా పలు సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. దేశ అభివృద్ధికి ఇందిరాగాంధీ చేసిన సేవలను గుర్తు చేశారు. అందుకే ఆమె జయంతి సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయాలని

మిగతా 2 లో...

# డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం ఒక చారిత్రాత్మక ఘట్టం





(మొదటి పేజీ తరువాయి...)

అధికారిక గుర్తింపుకు కృషి చేసిన విషయాన్ని వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయం లేమి దృష్ట్యా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సాధారణ విశ్వవిద్యాలయాలకు భిన్నంగా భూగోళ శాస్త్రాలు, సహజ వనరులు, ఖనిజ పరిశోధనలకు ఉపయోగపడే విధంగా దేశ భవిష్యత్తుకు దోహదం చేసే ప్రత్యేక విశ్వవిద్యాలయం అవసరమని ముఖ్యమంత్రి భావించారని తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలతో రూపొందించిన ప్రతిపాదనను ప్రభుత్వం నిపుణులతో కలిసి ఆరు నెలలపాటు పరిశీలించి, సాధ్యతా నివేదిక ఆధారంగా అసెంబ్లీలో అధికారికంగా ప్రకటించిందని మంత్రి వివరించారు. 'ఖనిజ సంపదలకు పుట్టినిల్లు'గా నిలిచిన కొత్తగూడెం జిల్లా, అరుదైన ఖనిజాల లభ్యతతో ఎర్త్ సైన్స్ యూనివర్శిటీ స్థాపనకు అత్యుత్తమ ప్రదేశంగా ఎంపికైందని, ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ భవిష్యత్ తరాల విద్య కోసం ప్రభుత్వం ప్రత్యేక కట్టుబాటుతో యూనివర్సిటీ అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. దేశ ఆర్థిక సంస్కరణలకు మార్గదర్శకుడైన, దేశానికి పదేళ్లు ప్రధానిగా సేవలందించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలను గుర్తిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టాలని నిర్ణయించారని, మంత్రి వర్గం , అసెంబ్లీ ఆమోదించినట్లు మంత్రి తెలిపారు. 300 ఎకరాల విస్తీర్ణంలో, జాతీయ రహదారి పక్కనే అభివృద్ధి చెందుతున్న ఈ యూనివర్సిటీ భవిష్యత్తులో ప్రపంచ స్థాయి పరిశోధనా సంస్థగా నిలవనున్నదని అన్నారు ,ప్రజా పాలన చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనలు ఖరారు చేసినట్టు ఆయన వివరించారు దీనిలో భాగంగా డిసెంబర్ 2న మన జిల్లాకు యూనివర్సిటీ ప్రారంభానికి ముఖ్యమంత్రి రానున్నారని ప్రారంభోత్సవం అనంతరం బహిరంగ సభ ఉంటుందని వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు భారీ ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనం, ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ కె సుజాత, పాల్వంచ డీఎస్పీ కె. సతీష్, పాల్వంచ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలు లో దేశానికి ఆదర్శం



(మొదటి పేజీ తరువాయి...)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిల్ల చేనేత చీరల నీ రాష్ట్రవ్యాప్తంగా ఆడబిడ్డలకు అందించేందుకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని రెండు సంవత్సరాల వ్యవధిలలోని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని అన్నారు. మహిళల సంక్షేమమే లక్ష్యంగా తొలిత ప్రారంభించిన పథకం ఉచిత ఆర్టీసీ ప్రయాణం అని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్ ఉచిత గ్యాస్ పంపిణీ వంటి పథకాలు ఇప్పటికే అమలవుతున్నాయని తెలిపారు. ప్రతి పేదోడి ఇంటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మొదటి దఫలో ఇప్పటికే పలువురు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్నారని రాబోయే రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇస్తామని దళారులు మాట నమ్మి మోసపోవద్దు అని మరోసారి తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు రానివారు నేరుగా తనని కలవాలని అధికారుల ద్వారా ఎంక్వయిరీ చేయించి అర్హులై ఉంటే తప్పకుండా ఇల్లు ఇప్పించే బాధ్యత నాదని భరోసా ఇచ్చారు. ఆడబిడ్డలకు చీరలు అందించటం ఆనందంగా ఉందని గత ప్రభుత్వంలో బతుకమ్మ చీరల పేరుతో నాసిరకం చీరలు అందించారని మన ప్రభుత్వం మన తెలంగాణలోనే సిరిసిల్లలో నేతన్నలు తయారు చేసిన చీరలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డ్వాక్రా మహిళలకు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఆడబిడ్డకు చీరను అందించాను ఉన్నామని పేర్కొన్నారు మొదటి దఫాలో 9840 చీరలు మండలానికి చేరాయని ప్రతి గ్రామంలోని డ్వాక్రా గ్రూపు సంఘాలకు వాళ్ల వారి వివోఏల ద్వారా ప్రతి ఇంటికి చీరలు అందిస్తారని తెలియజేశారు. మొదటి ద ఫాలో రానివారికి రెండవ దఫాలో చీరలు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం మండలంలోని ప్రతి గ్రామం నుంచి ఒక్కొక్క వివో ఏ సభ్యురాలను పిలిచి చీరను అందించారు. మండలంలోని 32 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కె ఆర్ కె ప్రసాద్, పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఏడుగురు మావోయిస్టులు అరెస్ట్



(మొదటి పేజీ తరువాయి...)

డి కెఎం ఎస్ సభ్యుడు), లచ్చు ఓయం (మోసాల ఆర్ పీ సి జనతన సర్కార్ సభ్యుడు),పాండ్రు ఉర్సా (దుర్గా ఆర్ పీ సి డి కె ఏం ఎస్ సభ్యుడు), అరెస్టయిన మావోయిస్టుల వద్ద నుంచి టిఫిన్ బాంబులు, కార్డెక్స్ వైర్ తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

### ♦ భూపాలపట్నం పోలీస్ స్టేషన్ :

భూపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో మట్టిమార్క రహదారిపై ఆపరేషన్ సమయంలో వాహనాల తనిఖీలో ఇద్దరు మావోయిస్టు సహచరులను అరెస్ట్ చేసి వారి నుండి పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు.వారి వివరాలు మాడ్ లక్ష్మీనారాయణ అలియాస్ మాదే లక్ష్మయ్య అలియాస్ లచ్చు అలియాస్ లక్ష్మణ్, లక్ష్మణ్ చిదేం అలియాస్ లక్ష్మీనారాయణ అలియాస్ లచ్చు, అరెస్టు చేసిన మావోయిస్టు సహచరుల వద్ద నుండి ఒక టిఫిన్ బాంబు, డిటోనేటర్, ఎలక్ట్రిక్ వైర్, కార్డెక్స్ వైర్ స్వాధీనం చేసుకున్నారు. నైమేడ్, భోపాల్పట్నం పోలీస్ స్టేషన్లలో అరెస్టు చేసిన మావోయిస్టుపై చట్టపరమైన చర్యల నిమిత్తం జ్యుడీషియల్ రిమాండ్ పై గౌరవ కోర్టులో హాజరుపరిచారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**భద్రాచలం, నవంబర్ 23, ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు , అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్యలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నారాయణ , డీఆర్డీఏ అధికారులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణ పుష్పార్చన, అభిషేకం

### ♦ గోశాల నిర్వహణకు రూ.51 వేలు విరాళం



**భద్రాచలం, నవంబర్ 23,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ఆదివారం స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అలాగే ఆర్జిత సేవలో భాగంగా స్వర్ణ పుష్పార్చన సేవ నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, వేద ఆశీర్వచనం నిర్వహించారు. గోశాల నిర్వహణ నిమిత్తం దేవస్థానం ఏఈవో భవానీరామకృష్ణ తన తల్లి పుట్టిన రోజు సందర్భంగా రూ.51,116లు అందజేశారు.

## భగవాన్ సత్యసాయి జీవితం అందరికి ఆదర్శనీయం

### ♦ భద్రాచలం ఐటీడీఏ పరిపాలనాధికారి రాంబాబు



**భద్రాచలం, నవంబర్ 23,ప్రజాజ్యోతి :** ప్రేమ, అహింస, సత్యం, ధర్మం, శాంతి ఇవే ప్రతి మనిషి జీవన ప్రయాణానికి అసలు దీపాలు అని బోధించిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా నినాదమని ఐటీడీఏ పరిపాలన అధికారి రాంబాబు అన్నారు. ఆదివారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో పుట్టపర్తి సత్యసాయిబాబా శతజయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ సత్య సాయి బాబా ప్రస్థానమని, మానవ సేవే మాధవ సేవలని చాటిన అవతార మూర్తి సత్యసాయిబాబా అని అన్నారు. 166 దేశాల్లో పదివేలకు పైగా సత్యసాయి సేవా సంస్థలు సేవలందిస్తున్నాయని అన్నారు. సేవాభావమే నిజమైన దైవత్వం అని భగవాన్ సత్యసాయి బాబా తన జీవనం ద్వారా నిరూపించారని,భగవాన్ చూపిన ప్రేమ–సేవ మార్గంలో పయనిస్తూ సమాజం కోసం అంకితమై పనిచేస్తున్న కోట్లాది భక్తులు, సేవాదళాలు, యువకులు అందరూ సత్య సాయి తత్వానికి సజీవ ప్రతిరూపాలని, వారిని స్ఫూర్తిగా తీసుకొని మనం కూడా గిరిజనులకు సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఆదినారాయణ సిబ్బంది లక్ష్మయ్య, శ్రీనివాస్, రామ్ కుమార్, సాయి చందు, పవన్, జానీ, వీరయ్య, తులసి, సుజాత, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సన్నిధిలో ప్రొద్దుటూరి



ఇల్లందు, నవంబర్ 23, ప్రజాజ్యోతి: పట్టణంలోని గల శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో నేడు భక్తి భావంతో మహా అన్నప్రసాద కార్యక్రమం ఆదివారం నిర్వహించడం జరిగింది. అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములకు సేవారూపంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ గందె సదానందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మహా అన్నప్రసాదానికి ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వర రావు హాజరై స్వయంగా భక్తులకు భిక్షను వడ్డిస్తూ సేవా కార్యక్రమంలో తన భక్తిని చాటుకున్నాడు. అయ్యప్ప భక్తులకు అందిస్తున్న సేవలు ఎంతో పుణ్యఫలప్రదమని, భక్తుల కోసం కమిటీ చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు కండె రమేష్, పల్లెర్ల చంద్రశేఖర్ తదితరులు, అయ్యప్ప స్వాములు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బిక్షాటన చేస్తున్న గుర్తు తెలియని వృద్ధుడి మృతి



భద్రాచలం, నవంబర్ 23,ప్రజాజ్యోతి : భద్రాచలంలోని గోదావరి నది ఒడ్డున కల్యాణకట్ట కింది భాగంలో ఆదివారం బిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెంది ఉండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మరణించిన వృద్ధుడు 65 నుంచి 70 ఏళ్ల వయస్సు ఉంటుందని, తెల్లని జుట్టు, గడ్డంతో బక్కపలుచగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వద్ద ఎటువంటి ఆధారాలు లేవు. పింక్ కలర్ షర్టు, బ్లాక్‌రెడ్‌వైట్ పట్టీలు గల నల్లని దుప్పటి కప్పుకొని ఉన్నట్లు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి పోలీసులు తరలించారు.

## డీసీసీ అధ్యక్షురాలు దేవిప్రసన్నకు సన్మానం



కొత్తగూడెం, నవంబర్ 23 (ప్రజాజ్యోతి): భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ఎన్నికైన తోట దేవి ప్రసన్న ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కోసం అనేక కార్యక్రమాలు చేసిన దేవి ప్రసన్న నియామకంపై సంతోషం వ్యక్తం చేసిన వారు, పార్టీ బలపడేందుకు ఆమె నాయకత్వం కీలకమని అన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చిన పార్టీ హైకమాండ్‌కు, శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ డీసీసీ ప్రెసిడెంట్ దేవి ప్రసన్న హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోస్ట్ ఆఫీస్ వాసు, మందా హనుమంతు, బానోత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. డీసీసీ అధ్యక్షురాలిగా ఎన్నికైన దేవిప్రసన్న ను సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రంథాలయానికి పుస్తక వితరణ



కొత్తగూడెం,నవంబర్ 23 (ప్రజాజ్యోతి): జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో డి.సత్య నారాయణ రావు ఎక్స్ డైరెక్టర్ సింగరేణి కాలరీస్ వారు సుమారు 5000 వైద్యానికి (డాక్టరేట్) సంబంధించిన పుస్తకాలు మరియు ఇంజనీరింగ్ కి సంబంధించిన పుస్తకాలు విలువచేసే పుస్తకములను గ్రంథాలయానికి వితరణగా ఇచ్చారు. వారికి గ్రంథాలయం తరఫున చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జి.మణి మృదుల పాఠకులు పాల్గొన్నారు.

# సేంద్రియ పంటల్లో సమృద్ధిగా పోషకాలు

- సేంద్రియ ఉత్పత్తులతో ఆరోగ్యానికి మేలు
- ట్రైనీ కలెక్టర్ మురళి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మార్గదర్శకంలో విపత్తు ప్రణాళిక హ్యాండ్‌బుక్ రూపకల్పనకు ఇండియా హౌస్ బృందం విస్తృత పర్యటన







కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 23, ప్రజా జ్యోతి: సేంద్రియ పద్ధతిలో పండించిన పంటల్లో సమృద్ధిగా పోషకాలు ఉంటాయని ట్రైనీ కలెక్టర్ మురళి తెలిపారు, ఆదివారం పాల్వంచ మండలం పేట చెరువు ప్రాంతంలో ఉన్న చరిత ఆర్గానిక్ ఫుడ్ తయారీ కేంద్రాన్ని, సుజాత్‌నగర్‌లోని రవి హైబ్రిడ్ సీడ్స్ విత్తన పరిశోధనా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మార్గదర్శకంలో విపత్తు ప్రణాళిక హ్యాండ్‌బుక్ రూపకల్పనకు ఇండియా హౌస్ బృందంతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చరిత ఆర్గానిక్ ఫుడ్ లో సేంద్రియ ఉత్పత్తుల ప్రత్యేకత, తయారీ విధానాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సుజాత్‌నగర్‌లోని రవి హైబ్రిడ్ సీడ్స్ విత్తన పరిశోధనా కేంద్రాన్ని సందర్శించిన ట్రైనీ కలెక్టర్ అక్కడి పరిశోధకులతో కలిసి పలు శాస్త్రీయ వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ట్రైనీ కలెక్టర్ మురళి మాట్లాడుతూ సేంద్రియ, జీవ ఆధారిత వ్యవసాయ పద్ధతులను ఆచరించడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు అందుబాటులోకి వస్తాయని, అదే సమయంలో మానవుల జీవన ప్రమాణం మెరుగుపడుతుందని అన్నారు స్థానికంగా లభించే సహజ వనరులను వినియోగించడం వల్ల హానికర రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గి, నేల భూసారం క్షీణించకుండా సంరక్షణ కలుగుతుందని అన్నారు సేంద్రియ వ్యవసాయం పర్యావరణానికి, నేల ఆరోగ్యానికి, భూముల దీర్ఘకాలిక ఉత్పాదకతకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు, పాడి పరిశ్రమ, పశుపోషణను వ్యవసాయంతో అనుసంధానించడానికి ఈ పద్ధతి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. పంటలకు సహజంగా పోషకాలు అందించే జీవ ఎరువులు, సేంద్రియ పదార్థాలు వాడడం ద్వారా తెగుళ్లు, కలుపు మొక్కలను రసాయనాలు లేకుండా నియంత్రించవచ్చని సూచించారు ,నేల–నీరు కాలుష్యం తగ్గి, నేలలో సూక్ష్మజీవులు సజీవంగా ఉండేలా చేస్తుందని, ఫలితంగా స్థిరమైన దిగుబడులు లభిస్తాయన్నారు, ప్రకృతి సేంద్రియ సాగును విస్తృతంగా ప్రోత్సహించి, రైతులకు సరైన మార్గదర్శకత అందించేందుకు అన్ని విభాగాలు కలిసి పనిచేయాలని ఆయన సూచించారు.

# నాలుగు లేబర్ కోడ్స్ అమలు పై అవగాహన సదస్సు



కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 23 – ప్రజాజ్యోతి: కొత్తగూడెంలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ వారి బృంద సభ్యులతో నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ అమలు పై అవగాహన సదస్సును ఆదివారం నిర్వహించారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దిశానిర్దేశాలతో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు ఆధ్వర్యంలో నూతన జిఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ బృంద సభ్యులతో (కొత్తగూడెం, సత్తుపల్లి ఏరియా) ఏజెంట్, ప్రాజెక్ట్ ఆఫీసర్, మేనేజర్, పిట్ ఇంజనీర్స్, సేఫ్టీ ఆఫీసర్స్, వెల్ఫేర్ ఆఫీసర్స్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్, ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్, యూనియన్ ప్రతినిధులు, అధికారులతో నూతనంగా ప్రవేశపెట్టిన సౌత్ నాలుగు లేబర్ కోడ్స్ అమలు పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ వారి బృంద సభ్యులను పుష్పగుచ్ఛంతో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్, సత్తుపల్లి జనరల్ మేనేజర్ గార్లు స్వాగతం పలికారు. కొత్త చట్టాలు అమలులోకి రావడంతో కార్మిక నిబంధనలు, కార్మికుల సంక్షేమం మెరుగవుతాయని, దేశీయ పరిశ్రమలు, బలోపేతం అవుతాయని డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ వారు పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా మారుతున్న పరిస్థితులు, పని తీరుకు అనుగుణంగా శ్రామిక వ్యవస్థను సిద్ధం చేయడమే ఈ కార్మిక చట్టాల సంస్కరణ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. అనంతరం సంబంధిత సూపర్వైజర్ స్టాఫ్ మరియు యూనియన్ ప్రతినిధులు, అధికారులతో నూతనంగా ప్రవేశపెట్టిన లేబర్ కోడ్ అమలు పై వారి సలహాలను సూచనలను అడిగి తెలుసుకుని వారికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వారికి వివరంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.సనత్ కుమార్ , డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్), కమలేష్ కుమార్ వర్మ, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్), జిఎం కొత్తగూడెం ఏరియా ఎం. షాలేం రాజు, సత్తుపల్లి జిఎం చింతల శ్రీనివాస్ కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ ప్రతినిధి చిలక రాజయ్య, అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు, ఎస్.ఓ.టు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా రక్షణాధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, మరియు కొత్తగూడెం అండ్ సత్తుపల్లి ఏరియా లోని అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలోని ఉన్నతాధికారులు, అధికారులు, సూపర్వైజర్స్ స్టాఫ్ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.







# ఇందీరా మహిళ శక్తి చీరల పంపిణి







**ఇల్లందు, నవంబర్ 23, ప్రజాజ్యోతి:** ఇల్లందు మండల మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందీరా మహిళ శక్తి చీరలను ఆదివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలను అందజేస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముందుకు సాగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రజల దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయాలనే సంకల్పంతో ప్రతి పనిలో మహిళలకు పెద్ద పీట వేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లతో పాటు గృహ లక్షి , గృహ జ్యోతి అనే పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. మహిళలందరిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం మహిళలకు చీరలు పంపిణి చేస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలో జరగునున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. అనంతరం జిల్లాను అభివృద్ధిలో ముందుంచి రాష్టపతిచే అవార్డు అందుకున్న జిల్లా అభివృద్ధి అధికారి విద్యా చందనను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అభివృద్ధి అధికారి విద్యా చందన, ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, యంపిడిఓ ధన్ సింగ్, తహసీల్దార్ కోట రవికుమార్, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, స్పెషల్ ఆఫీసర్ కాశయ్య, డిపియం సమ్మక్క, ఏపీయం రామకృష్ణ, మహిళ సంఘం అధ్యక్షురాలు శారద, సీనియర్ నాయకులు మదుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ యదళ్లపల్లి అనసూయ, ఇల్లందు మండల అధ్యక్షుడు పులి సైదులు, నాయకులు పూనెం సురేందర్, తాటి భిక్షం, అరెం కిరణ్, ఎట్టి హరిక్రిష్ణ, ప్రసన్న కుమార్ యాదవ్, మాజీ సర్పంచులు కల్తీ పద్మ, పాయం లలిత, పాయం స్వాతి, నాయకురాలు బానోత్ శారద, మోకాళ్ళ వెంకటమ్మ, మార్కెట్ కమిటి డైరెక్టర్ కుంజా వసంతరావు, చంద్రశేఖర్, తారాచంద్ తదితరులు పాల్గోన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి



**ఇల్లందు, నవంబర్ 23, ప్రజాజ్యోతి:** సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇల్లందు పట్టణ, మండలంలో 72 మంది లబ్ధిధారులకు రూ. 22.49 లక్షల విలువైన చెక్కులను పంపిణి చేసినట్టు తెలిపారు. ఈ రెండు ఏళ్ల ప్రజా ప్రభుత్వ కాలంలో రూ. 8 కోట్ల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఇల్లందు నియోజకవర్గంలో పంపిణి చేశామన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయంలో పేదల వైద్యం చేయించుకుంటే వారికి ఆర్థికంగా నిలిచేందుకు ఈ చెక్కుల పంపిణి ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. గత పాలకుల హయంలో రేషన్ కార్డుల ఊసే లేదని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో పేదలందరికి రేషన్ కార్డులు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, సీనియర్ నాయకులు మదుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ యదళ్లపల్లి అనసూయ, నాయకులు పూనెం సురేందర్, తాటి భిక్షం, మూతి కృష్ణ, రవి, మార్కెట్ కమిటి డైరెక్టర్ కుంజా వసంతరావు, మాజీ సర్పంచ్ లు కల్తి పద్మ, పాయం స్వాతి, నాయకురాలు బానోత్ శారద, మోకాళ్ళ వెంకటమ్మ, తాటి రాంబాబు, జోగా శ్రీకాంత్ బొల్లి రామారావు, అరెం కిరణ్ తదితరులు పాల్గోన్నారు.

## అర్హులకు రాని ఇందిరమ్మ ఇళ్లు

- నూప రమేష్ బీజేపీ మండల అధ్యక్షులు



**చర్ల, నవంబర్ 23 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ చర్ల మండల నాయకులు ఉప్పరి గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న స్థానిక సమస్యల పై పంచాయతీ లోని గ్రామాలను సందర్శించారు. సందర్భంగా స్థానిక ప్రజలు ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లో జరిగిన అవకతవకల పై పార్టీ నాయకులకు వివరించారు.ఈ సందర్భగా నూపా రమేష్ మాట్లాడుతూ గన్నవరం గ్రామం లో ఉన్న అర్హులను గుర్తించకుండా అధికారులు నిర్లక్ష్యం వహించారని మారుమూల గ్రామాలలో మండల అధికారులు ఇందిరమ్మ ఇల్లు అధికార పార్టీ అభ్యర్థుల కు కేటాయించడం సరికాదు అని అన్నారు .ఈ పంచాయతీ లో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల అక్రమాలపై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు బాబా ఫహీం. కార్యదర్శులు శ్రీనివాస్ చారి. మాధవరావు.ఎంపీటీసీ ఇంచార్జి సరియం ధర్మ రాజు. పర్సిక వినయ్. కల్లూరి సావిత్రి పి. భద్రమ్మ. సారమ్మ వాసం కృష్ణ పి సుశీల తదితరులు పాల్గొన్నారు.

## వనవాసి ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు



**చర్ల, నవంబర్ 23: (ప్రజాజ్యోతి ):** చర్ల మండలంలో ఆదివారం వనవాసీ కళ్యాణ పరిషత్ ఆద్వర్యంలో మండలంలోని ఆదివాసీ గ్రామాలలో వైద్యశిభిరాలను నిర్వహించారు. డాక్టర్ పొడెం జగపతి రావు నేతృత్వంలో మారుమూల గిరిజన గ్రామమైన కుర్నపల్లిలో 86 మందికి వైద్య పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేసారు. కదిపాడు గ్రామంలో 53 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ జగపతిరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించి వ్యాదులు ప్రభలకుండా జాగ్రత్త వహించాలని అన్నారు .శీతాకాలంలో చిన్నపిల్లల పట్ల జాగ్రత్త వహించాలని అనారోగ్య సమస్య తలెత్తితే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకుని వెల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, మండల ప్రముఖ్ ఇర్ప రాజు, మండల అద్యక్షుడు ఇర్ప ముత్తయ్య, కార్యదర్శి శ్యామల తిరుపతి రావు, వనవాసీ పూర్వ విద్యార్థులు మడకం భరత్, మడివి రాము, మడివి కుమార్, మడివి గంగరాజు, మడివి కృష్ణ, అంబులెన్స్ పైలెట్ బండారి జగదీష్ పాల్గొన్నారు.

## రేగాను కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**ఇల్లందు, నవంబర్ 23, ప్రజాజ్యోతి:** బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావును ఆదివారం పాల్వంచ పట్టణంలోని బిఆర్ఎస్ నేత మంతపురి రాజు గౌడ్ నివాసంలో ఇల్లందు పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జబ్బార్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, టీబిజికేఎస్ సెంట్రల్ నాయకులు రంగనాథ్, నాయకులు అబ్దుల్ నభి, శ్రీకాంత్ లు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఇల్లందు పట్టణ అధ్యక్షునిగా నియమితులైన మహమ్మద్ జబ్బార్ కు శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం శ్రేణులు నిరంతరం కృషి చేయాలని కోరినట్లు వారు తెలిపారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు



**పాల్వంచ టౌన్, నవంబర్ 23(ప్రజా జ్యోతి ):** మండలంలోని కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అదేవిధంగా దేవాలయ దేవాలయ ఆవరణలోని ఆవరణలోని శ్రీ అన్నపూ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారిఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చెవు చెవుగాని పాపారావులు పర్యవేక్షించినారు.ఈ నెల 25వ తేదీన ఆలయంలో టెండర్ –కం బహిరంగ వేలము నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగలవారు ధరఖాస్తులను 25వ తేదీ ఉదయం 11 గంటలోపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన బాక్స్లో వేయవలెను. పూర్తి వివరాలకు దేవస్థాన కార్యాలయంలో సంప్రదించగలరు.

## సిపిఐ జనసేవాధల్ శిక్షణ

- డిసెంబర్ 26న జరిగే బహిరంగ సభకు సిద్ధం కండి
- కవాతు ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏఐవైఎఫ్ జిల్లా ఎస్ కే,ఫహీమ్ దాదా



**కొత్తగూడెం నవంబర్ 23 (ప్రజాజ్యోతి ):** సుజాతనగర్, జూలూరుపాడు మండలాల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జన సేవాదళ్ శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం సుజాతనగర్ ప్రభుత్వ పాఠశాల గ్రౌండ్లో కామ్రేడ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా ప్రారంభించారు. సుజాతనగర్ మండల కార్యదర్శి కుమారి హనుమంతరావు, జూలూరుపాడు మండల సహాయ కార్యదర్శి నాగుల్ మీరా, అధ్యక్షా జరిగిన సీపీఐ జనసేవాధల్ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా హాజరై మాట్లాడుతూ,దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు ఖమ్మం నగరంలో డిసెంబర్ 26న 5 లక్షల మందితో బారి ప్రదర్శనతో ,మీటింగ్ నిర్వహించనున్నామని,దీనికి 40 దేశాలనుండి ప్రతినిధులు , జాతీయ నాయకులు హాజరుకానున్నారని,దీనికి రెడ్ షర్ట్స్ వాలంటరీ ఎర్ర జెండా కవాతు,ముందు భాగాన నిలుస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం పైడిత ప్రజల కోసం సిపిఐ ఎప్పుడు పోరాడుతూనే ఉంటుందని, దేశంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, కుల మతాలపై రాజకీయాలు చేస్తున్న రాజకీయ నాయకులను ఎర్లతో సహా తీసే విధంగా యువత సిద్ధం కావాలని, వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఖయ్యూం, శిక్షణ శిబిర ఇన్స్పెక్టర్ మురళి, జిల్లా ఉపాధ్యక్షులు మోతే కృష్ణ, రణధీర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రాజేష్, గణేష్,కుమారి కృష్ణ,నవీన్ భూక్యా శ్రీను, రవి,జంపన్న, తదితరులు పాల్గొన్నారు.